# బ్లాకౌట్

## పినిశెట్టి శ్రీనివాసరావు


అప్పుడు నేను యూనివర్సిటీలో చదువుతున్న రోజులనుకుంటాను రాత్రి తొమ్మిదిగంటల సమయంలో సైరన్లు మ్రోగటం, లైట్లన్నీ ఆరిపోవటం, ఎటు చూసినా గాఢాంధకారం అలుముకుంది. హాస్టల్లో స్టూడెంట్సమంతా రూమ్‌లోంచి బయటకు వచ్చేశాం; ఏం ప్రమాదం జరుగబోతుందోనన్న భయంతో. అవి యుద్ధం జరుగుతున్న రోజులన్నమాట:

అప్పుడలా 'బ్లాకౌట్' చేశారంటే అర్థం వుంది.

శత్రు విమానాలు బాంబులు కురిపించి ఆస్తి, ప్రాణనష్టం కలుగకుండా చేయటానికి, అవి వచ్చేముందుగా బ్లాకౌట్ చేశారంటే ఒక ప్రయోజనం వుంది. కానీ ఏ కారణం లేకుండా, ఆ పేటలో నిత్యం దీపాలు వెలగకపోవటానికి అర్థం ఏమయ్యుంటుంది? వాళ్లు పేదలే కావచ్చు. వాళ్ళ ఇళ్ళు పూరిపాకలే కావచ్చు. అంతమాత్రంచేత వాళ్ళకు మాత్రం వెలుగు అవసరం లేదా? ఇంటిలో కాకపోయినా, కనీసం వీధిలోనైనా విద్యుద్దీపాలకు నోచుకోని నిర్భాగ్యులా వాళ్ళు? వెలుగు నోచుకోని చీకటి బ్రతుకులా వాళ్ళవి? వాళ్ళను చీకట్లో బ్రతకమని, వాళ్ళ చుట్టుప్రక్కల బ్రతికేవాళ్ళకు రాత్రిని పగలుగా మార్చే దేదీప్యమానమైన విద్యుద్దీపాలివ్వటం సమానత్వం అని చెప్పుకుంటూ, సమాజంలో పేదవర్గానికి చేసే అన్యాయానికి ఇదొక ప్రత్యక్ష సాక్ష్యం. పోనీ వాళ్ళందరూ కలిసి, మా వీధిలో దీపాలు వెలగటంలేదని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువాళ్ళకి రిపోర్టు ఇవ్వొచ్చుగా? సరే! వాళ్ళకు ఈమాత్రం తెలిస్తే ఇంకేం? మనదేశం ఏనాడో బాగుపడేది. నోట్లుచ్చుకుని వోట్లేయటం తెలుసు వీళ్ళకు. "లేకపోతే ఆ చుట్టుపక్కలంతా లైట్లు వెలుగుతూంటే మా పేటలోనే ఎందుకు వెలగవు?" అని అడిగాడా ఒక్కడు. తమ హక్కులకోసం ధైర్యంగా ముందుకొచ్చి పోరాడేవాడొక్కడున్నాడా అని వీళ్ళల్లో? వీళ్ళ మెదడులో మట్టితప్ప ఆలోచించే శక్తి వుండదు. అందుకే నాలాంటివాడు పూనుకుని ఏదో ఒకటి చేస్తేతప్ప ఈ సమ



## జులై 30 రావిశాస్త్రి



జులై 30 ఆయన పుట్టిన తేదీ అని చాలామందికి తెలియక పోవచ్చు. ఆయన అరవై ఏళ్ళ అంచున వున్నారన్న విషయం కూడా చాలా కొద్ది మందికే తెలిసుండొచ్చు. వెలుగు నీడల్లాంటి ఆయన జీవిత విశేషాల్తో వెలుగు రవ్వల్లాంటి ఆయన రచనల మీద సమీక్షల్తో వో అపురూపమైన సంచిక వేస్తున్నామని తెలియజేస్తున్నాం.

ఎం. వో. 10 రూపాయలు ఇటు పంపించి

జులై 30 సంచిక అటు అందుకోండి ఆగష్టులో.

**అత్తలూరి నరసింహారావు**
5/87 సిరిపురం,
ఆంధ్రా యూనివర్సిటీ
విశాఖపట్నం-530003

స్యకు పరిష్కారం కుదరదు.

అందుకే ఒక 'ఐడియా' ఆలోచించాను. నేనే ఒక కంప్లయింట్ రాసి, ఆ పేటలోవాళ్ళందరిచేత, సంతకాలో, వేలిముద్రలో వేయించి, డిపార్టుమెంటు వాళ్ళకి ఇవ్వాలని.

ఐడియా అయితే బాగానేవుంది. కానీ ఆచరణలో పెట్టటానికే సందేహిస్తున్నాను. సంఘంలో ఒక 'స్టేటస్' వున్న నేను, పేదం కొంపలచుట్టూ తిరిగి, ఏదో సహాయం చేయాలనుకోవటం ఏం బాగుంటుంది? వాళ్ళంతట వాళ్లు వచ్చి అడిగితే సహాయం చెయ్యటంవేరు. తగుదునమ్మా అని నేనే కల్పించుకుని, పూసుకు-పూసుకుని తిరగటం వేరు. మరైతే ప్రతివాడు ఇలా తన స్వార్థం, తన బాగోగులు, తన స్టేటస్ అంటూ మడికట్టుక్కూర్చుంటే తోటివాడికి సహాయపడగలగే దెవ్వడు? మన అవసరాలు తీర్చుకుంటూ తోటివాడికి అంతో ఇంతో సాయపడటం లోనే వుంది జీవితానికి అర్థం. అందుకే ఎలాగైనా ఈ విషయంలో వాళ్ళకు సహాయం చేయటానికే నిర్ణయించుకున్నాను.

o o o

పగలయితే ఎవరైనా చూస్తారని, చీకటిపడ్డాక ఆ పేటలోకి అడుగు పెట్టాను. అలా చీకట్లో, జాగ్రత్తగా అడుగులో అడుగు వేసుకుంటు, అటూ ఇటూ చూసుకుంటూ, ఒక్కొక్క ఇల్లు దాటుకుంటూ నడుస్తున్నాను. కొంత దూరం వెళ్ళాక ఓ మర్రిచెట్టు కనబడింది. దానిచుట్టూ రెండు అడుగుల వెడల్పున సిమెంటు చేయబడిన అరుగుంది. పూరి పాకల్లోంచి కిరోసిన్ దీపాలు గుడ్డిగుడ్డిగా


వెలుగుతున్నాయి వాళ్ళ బ్రతుకుల్లాగే నా వెనుక ఒకతను ఫాలో అతుతునట్లని పించింది. వెనక్కు తిరిగి చూ శా ను. నిజమే ఒకతను నన్ను ఫాలో అవుతు న్నాడు అయితే నా పని కొంచెం ఈజీ అయినట్టే అనుకున్నాను. ఇతన్ని పట్టు

"మీరు ఈ పేట వాళ్ళేనా?" అడి గాను

"అవును" అన్నాడు అతను

ఆతను పాంటు, షర్టు వేసుకున్నాడు కొంచెం చదువుకున్న వాడిలాగనే వున్నా డు నేను చెప్పేది అర్థం చేసుకోగలడన్న

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్లు




కుని, నా ఉద్దేశ్యం చెప్పి, ఇతని చేత ఈ పేటలోవున్న వాళ్ళందరికీ చెప్పించి కంప్లయింట్ ఇస్తే-అప్పుడువీళ్ళ వీధుల్లో కూడా రాత్రి పట్టపగలుగా మ రగూ? అనుకుంటూ మర్రిచెట్టు దగ్గరగా వచ్చి ఆగాన అతన, నావెనుకనే వచ్చి నుం చున్నాడు

ధైర్యం వచ్చింది

" మీతో పనుండి వచ్చాను " అన్నా న్నేను

"నాకు తెలుసు " అన్నాడతన

ఆ చీకటిలో అతని ముఖం సరిగ్గా కనపట్లంలేదు నాకు

"అరే! ఇతనికెలా తెల్సిందబ్బా నే

గోరాశాస్త్రిగారికి జ్యోతి నివాళి వచ్చే సంచికలో ప్రచురిస్తాము -సం


నెందుకొచ్చానన్నదీ?" అనుకుని ఆశ్చర్య పోయాను

'ఇక్కడకు వచ్చేవాళ్ళు అంతా ఒకే పనిమీద వస్తారు మీరు ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు రండి మీకు కావలసిన చోటుకు తీసుకెళ్తాను" అన్నాడతను

'వొద్దు వొద్దు ఇక్కడే కూర్చుని టానికి మీకు సహాయం చేద్దామని వచ్చాను నేను చెప్పినట్లు చెయ్యండి చాలు మీ పేటనుండి ఈ చీకట్లు పారద్రోలి వెన్నెల కురిసేలా చేస్తాను" అన్నాను నేనేదో ఉపకారం చేయబోతున్నానన్న ఉద్దేశ్యంతో

అంతే! అతను బిగ్గరగా నవ్వాడు

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్లు




మాట్లాడుకుందాం" అన్నాను

"ఈ చెట్టు కింద - ఈ చీకట్లోనా" అన్నాడు

"ఆ! అందుకే నేవొచ్చిందందుకే ఈ చీకటి గురించి మాట్లాడటానికే ఆ చుట్టుప్రక్క లంతా కరెంటు దీపాలు వెలిగిపోతూంటే మీరు ఈ చీకట్లో ఎందు కూర్చుంటున్నారని అడగడానికే వచ్చాను మీ అందరిచేత కంప్లయింట్ ఇప్పించి, మీకు వెలుతురు తీసుకురావ

"ఓరి పిచ్చోడా" అన్నట్లు చూశాడు నావంక

నవ్వి నవ్వి ఆయాసం తీర్చుకున్నాక "ఇంతేనా! ఇంకేమైనా ఉందా మీరు చెప్పదలచుకుంది? మాకు దీపాలు-ఎలుగు రప్పిస్తారా? వెన్నెల కురిపిస్తారా? కంప్లయింట్ ఇప్పిస్తారా, కంప్లెయింట్ ఇస్తే ఏమవుద్ది? కరెంటోళ్ళొచ్చి ఈ స్తంభాలకు బల్బులు బిగిస్తారు సాయంత్రం అయ్యేసరికి లైట్లెలుగుతాయి ఎలుగొ

స్తుంది అంతేనా మీరు చెప్పేది వెలగేం చేసుకుంటాం? తింటామా? అది కడుపు నింపుద్దా? అది సీకటైతే మాకు పండగే కటిక సీకటి కావాలి మాకు సిత్యం అమాస్య కావాలి మనిషి మనిషి కన బడకూడదు, అవతల మనిషి ఎవరో గుర్తుతెలియకూడదు అప్పుడే వెలుగంటే భయపడే బడాబాబులు, సీకట్లో ధైర్యం గా వచ్చేత్తారు అలవాటుపడ్డ కళ్ళు అలవాటుపడ్డ రూటు, ఏకష్టం లేకుండా తిన్నగా చేరుకుంటారు వాళ్ళకు నచ్చిన కొంపల్లోకి వెలుగుంటే వాళ్ళ గుట్టు రట్ట యిపోద్ది వళ్ళ నల్లధనం ఈ నల్లటి సీకట్లో ఖర్చు పెట్టుకుపోతారు కరెంట్ ఇత్తామన్నారు, దేనికి? డిపార్టు మెంటోళ్ళు పతీనెల వచ్చి బల్బులు

ఎలిగించి పోతూనే వుంటారు వాళ్లు అలా వెళ్ళగానే, రాళ్ళ దెబ్బలో, కర్రదెబ్బలో తగిలి అవి పగిలిపోతూనే వుంటాయి ఇక్కడ జరగేది సీకటి యాపారం మా క్కావలసింది సీకటే, అదే మా జీవితా లకు ఎలుగు అదే మా యాపారానికి పాణం ఆ! ఎవరో ప్యాసింజరు వత్తున్నట్టున్నాడు నేనవెళ్తాన్నను" అంటూ తెల్లలాల్చి, పైజమా వేసుకొని ఆసీకట్లో వస్తున్న వ్యక్తిని 'రిసీవ్' చేసుకోటా నికి వెళ్ళాడతను, తెల్లదుస్తుల్లో వున్న మనిషి దగ్గర పడటంతో సెంటు వాసన గుప్పున కొట్టింది,

వాళ్ళిద్దరూ కలసి మాట్లాడుకుంటూ అలా పేటలోనికి పోయారు, ★

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్లు

